జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 1 | ఏప్రిల్, 2025 | పేజీలు 6

# ఘనంగా రంజాన్ వేడుకలు



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా, తుమ్మల యుగంధర్

**సత్తుపల్లి, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** ముస్లింలకు అతి పవిత్రమైన పండుగ రంజాన్ పర్వదిన సందర్భంగా పట్టణంలోని ముస్లిం సోదరులందరూ ఈద్గా దగ్గర సోమవారం ఉదయం నమాజ్ లో పాల్గొన్నారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ నమాజ్ లో పాల్గొని ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు ఉపవాస దీక్షలు చేసి,ఎంతో నిష్టగా ఉండి,ఈరోజు వాళ్ళ ప్రఖ్యాత పండగ అయిన రంజాన్ పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందకరమని, ఈ ఉపవాసం వలన ముస్లింలకు ప్రేమ, ఆప్యాయత,పట్టుదల పెరుగుతాయని అన్నారు. త్వరలోనే ముస్లింలకు షాది ఖానా ప్రారంభోత్సవాలు కల్లూరు లోను,సత్తుపల్లి లోను జరుగుతాయని తెలియజేశారు. అందరికీ అండగా ఉన్నామని ఏ సమస్య ఉన్న కచ్చితంగా పరిష్కరించి తీసుకెళ్లేందుకు మట్టా కుటుంబం సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, ముస్లిం మత పెద్దలు,ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సోమవారం ఖమ్మంలో పలువురు ప్రముఖుల నివాసాలను సందర్శించి శుభాకాంక్షలు చెప్పారు. ఎంపీ రవిచంద్ర ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్ ఇంటికి వెళ్లి ఆయన్ను, బంధుమిత్రులను ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పి షీర్ కుర్మా స్వీకరించారు. అలాగే, ఎంపీ వద్దిరాజు సన్నిహిత మిత్రులు అసద్, ఖమ్మం నగర పాలక సంస్థలో బీఆర్ఎస్ పక్ష నాయకుడు మక్బూల్,కార్పోరేటర్ శౌఖత్ అలీ,మాజీ కార్పోరేటర్ నజీమొద్దీన్, రసూల్,తన వద్ద పనిచేసే ఇస్మాయిల్ తదితరుల నివాసాలను సందర్శించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు,షీర్ కుర్మా స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు,శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, అనుచరులు రాపర్తి రాజా,సుంకర చిరంజీవి,నానబాల హరీష్, బోయిన కార్తీక్,భానుప్రతాప్,గుమ్మడెల్లి హరీష్, అరుణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## సైనిక్ పాఠశాల పరీక్ష ఫలితాల్లో ఆజాద్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం




4

## స్నేహమేరా జీవితం. స్నేహమేరా శాశ్వతం



### 25 సంవత్సరాల తర్వాత కలిసిన క్లాస్ మెంట్స్
### జీలచెరువులో పూర్వ విద్యార్థుల మధుర జ్ఞాపక సమ్మేళనం
### ఆటపాటలతో మురిసిపోయిన పూర్వ విద్యార్థులు
### హృదయాన్ని తడిపిన వీడ్కోలు

3 లో

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**కల్లూరు, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్లూరు పట్టణంలో గల ముస్లిం సోదరులకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు ముస్లిం సోదరుల గృహాలకు వెళ్లి రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు.ముందుగా కల్లూరు మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్,ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ అబ్బాస్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా మాజీ ఆత్మ కమిటీ సభ్యులు షేక్ జానీ ఇంటికి, జాన్ పాషా,మండల ముస్లిం మైనార్టీ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి,ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ అబ్దుల్ మున్నాఫ్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జానీ తదితరుల గృహాల వారి ఆహ్వానం మేరకు వెళ్లి పండగ శు భాకాంక్షలు తెలిపి,వారి ఇచ్చిన ఆతిథ్యంను స్వీకరించారు.అదేవిధంగా సండ్ర వెంకట వీరయ్య తరపున వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు,పెడకంటి రామకృష్ణ,మేకల కృష్ణ,సిహెచ్ కిరణ్ కుమార్,ఉబ్బన వెంకటరత్నం,కొరకొప్పు ప్రసాద్, పిచ్చిరెడ్డి,అజ్మీర జమలయ్య,దార్ల నరసింహారావు,ఖమ్మంపాటి రమేష్,నేపాల్ కృష్ణ,లక్ష్మణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మట్టా



**కల్లూరు, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని ఈద్గా మసీద్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.నియోజకవర్గ ప్రజలకు రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలా ముస్లిం కుటుంబ సోదరులకు,సోదరిమనులకు అండగా కఉంటుందని తెలిపారు.కల్లూరులో త్వరలో షాదీ ఖానా పూర్తి చేస్తాం అని తెలిపారు. కల్లూరు మండలం లో అన్ని సమస్యలు పూర్తి చేస్తామని తెలిపారు.ఉపముఖ్యమంత్రి బట్టి తుమ్మల పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అంతా అభివృద్ధి జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు పట్టణం,మండలం ముస్లిం సోదరులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ముస్లింలకు పవిత్రమైన పండుగ రంజాన్,ఈ పండుగ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, ప్రియమైన కస్టమర్లకు, శ్రేయోభిలాషులు, పెద్దలు, మిత్రులు అందరికీ భద్రాద్రి కొత్తగూడెం స్వరాజ్ ట్రాక్టర్ షో రూమ్ అధినేత గగులోత్ రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎంపీ వద్దిరాజుకు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

### రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వేపాస్‌లపై స్పందించినందుకు కృతజ్ఞతలు

### రైల్వేమంత్రిని ఒప్పించి పాస్‌లు పునరుద్ధరించేలా కృషి చేస్తానని ఎంపీ హామీ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిని పార్లమెంటులో ప్రస్తావించినందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఖమ్మంలోని ఎంపీ స్వగృహంలో సోమవారం ఆయన్ను కలిసి కృతజ్ఞత పూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు. రాజ్యసభలో ప్రస్తావించడంతో పాటు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేయటంపై ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల విషయంలో తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. తన విజ్ఞప్తి పై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇప్పటికే రైల్వే టికెట్లలో ప్రజలందరికీ భారీ రాయితీలు ఉన్నాయని రైల్వే మంత్రి ప్రస్తావించినట్లు చెప్పారు. అయినా ఆ ఉన్న టికెట్లపై జర్నలిస్టులకు ఇచ్చిన రాయితీని పునరుద్ధరించాల్సిందేనని తాను కోరినట్లు ఎంపీ తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో మిగతా ఎంపీలతో కలసి సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా



25 వేల మందికి పైగా జర్నలిస్టులు, దేశవ్యాప్తంగా లక్షల్లో ఉన్న జర్నలిస్టులు ఈ రైల్వే రాయితీని కోవిడ్ అప్పటి నుంచి కోల్పోతున్నారని తాను రాజ్యసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఇచ్చిన వినతినే ప్రస్తావించానని, రైల్వే పాస్ లను పునరుద్ధరించాల్సిందేనని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినందుకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీని ఎంపీ అభినందించారు. ఎంపీని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దుబ్బాకుల శ్రీను, కానంగి భిక్షం తదితరులు ఉన్నారు.

# రంజాన్ పండగ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**కారేపల్లి, మార్చి 31, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని టేకులగూడెం గ్రామంలో మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య నివాసంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం మైనారిటీ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన వేడుకల కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాజీ ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు మైనారిటీ నాయకులు సేమియా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు దిశగా ముస్లిం సోదరుల జీవన విధానం సాగాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ముస్లింలకు హజ్ యాత్రకు అవసరమైన నిధులు ఇచ్చి వారి యొక్క జీవిత అంతిమ లక్ష్యమైన మక్కా మసీదును దర్శించేందుకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి యాకూబ్ అలీ, తాజుద్దీన్, ఎండి అనీఫ్, జానీ, మజీద్



పాషా, గౌస్ పాషా, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, పెద్ద బోయిన ఉమాశంకర్, దారావత్ వినోద్ కుమార్, మేధరతోని, రాజా పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన బిచ్చ నాయక్

**కారేపల్లి, మార్చి31, ప్రజా జ్యోతి :** ఉగాది సందర్భంగా కారేపల్లి లో ప్రారంభమైన బీజేపీ పార్టీ చేరికలు రాష్ట్రవ్యాప్తంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతుందని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. సింగరేణి మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బీక్యా తండ గ్రామ పరిధిలోగల తిరుపతమ్మ తల్లి ఆలయం వద్ద సిపిఐ సీనియర్ నాయకుడు అజ్మీర బిచ్చ నాయక్ భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మేకల మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు కష్టం వస్తే బిజెపి ఎప్పుడూ ముందుంటుంది అన్నారు. కెసిఆర్ ను నమ్మి అధికారం అప్పగిస్తే బంగారు తెలంగాణ చేస్తానని నమ్మించి కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నారని ఆరోపించారు. కెసిఆర్ పై కోపంతో కాంగ్రెస్ని గెలిపిస్తే ప్రజలను గెలిచిన నాటి నుంచి మోసం చేయడమే పాలనగా పెట్టుకున్నారన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు స్థానాలు కాంగ్రెస్కు అప్పగిస్తే అభివృద్ధి మాత్రం శూన్యంగానే కనిపిస్తుంది అన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాకు ఎన్ని నిధులు తెచ్చారో బహిరంగంగా చెప్పాలన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఓటు వేయడమే పాపం అన్న విధంగా జిల్లా పరిస్థితి తయారైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి కారేపల్లి లో ప్రారంభమైన చేరికలతో అడుగు పడిందన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని పార్టీ సాదరంగా ఆహ్వానిస్తుందని పేర్కొన్నారు. అనంతరం అప్పాయ గూడెం గ్రామపంచాయతీ సీనియర్ నాయకుడు బిచ్చా నాయక్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిచ్చా నాయక్ మాట్లాడుతూ అప్పాయిగూడెం గ్రామపంచాయతీ నుంచి 60 కుటుంబాలు భారతీయ జనతా పార్టీల చేరడం హర్షించదగ్గ విషయం అన్నారు. కమ్యూనిస్టుగా ప్రారంభమైన తన జీవితం క్రమశిక్షణతో కూడుకున్న రాజకీయాన్ని అలవర్చుకుందని అటువంటి సిద్ధాంతాలతో నడుస్తున్న భారతీయ జనతా పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. 70 ఏళ్లపాటు అటు కేంద్రాన్ని




ఇటు రాష్ట్రాన్ని పాలించినా కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూస్తుంటే సంపాదించడానికి అధికారంలోకి వచ్చారా అనే విధంగా ఉందని విమర్శించారు. నేడు గ్రామాలలో కనిపిస్తున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులతోనే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని, రాష్ట్రాన్ని త్వరలో బిజెపి పాలిస్తుందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో బిజెపి ఉంటేనే అభివృద్ధి సాధ్యమైందని ఈ విషయం ఇప్పటికే యావత్ దేశ ప్రజలకు అర్థమైంది అన్నారు. త్వరలో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో సింగరేణిని నియోజకవర్గంగా చేయాలని, ఈ దిశగా పార్టీ పెద్దలు అధిష్టానానికి సూచన చేయాలన్నారు. ఐకమత్యంతో సాగితే సింగరేణి మండలంలో భారతీయ జనతా పార్టీ ప్రథమ స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ రాథోడ్, ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, నాయకులు తురక నారాయణ, కొవ్వూరి నాగేశ్వరరావు, భూక్య సుజాత, పోదెం రామ్మూర్తి, వెంకటేశ్వరరావు, రామారావు, పాపారావు, సత్యనారాయణ, మాధవ్, రవీందర్, కార్తీక్, ప్రవీణ్, జ్యోతి, భూక్య శ్రీను, వీర నాగేశ్వరరావు, మాన్సింగ్, వినోద్, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల రాంబాబు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** కొణిజర్ల మండలంలో వ్యవసాయ గ్రామీణ కార్మికులకు ఉపాధి హామీ పథకం , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంపూర్ణంగా గ్రామీణ వ్యవసాయ కార్మికులకు కల్పించడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల రాంబాబు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలును డిమాండ్ చేశారు సోమవారం పెద్ద మునగాల,పెద్దగోపతి, రెడ్డిగూడెం, గోపవరం, గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న వారి సమస్యలను తెలుసుకొని వారితో చర్చించి వాటి పరిష్కారం కోసం ఉద్యమించేందుకు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేసినందుకు గ్రామ శాఖ మహాసభలు నిర్వహించి వ్యవసాయ కార్మికులను చైతన్యవంతం చేసి భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలకు సమయత్వం చేసేదానికోసం వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు చింతల మల్లయ్య, తలారి పాపారావు, కవిడే వెంకన్న, భాస్కరరావు, సీతారాములు, పరమేశ్వర రావు, వెంకన్న, ఆనందరావు, ఆశీర్వాదం, ఎం వెంకటేశ్వర్లు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# స్నేహమేరా జీవితం. స్నేహమేరా శాశ్వతం

## 25 సంవత్సరాల తర్వాత కలిసిన క్లాస్ మెంట్స్

## జీలచెరువులో పూర్వ విద్యార్థుల మధుర జ్ఞాపక సమ్మేళనం


## ఆటపాటలతో మురిసిపోయిన పూర్వ విద్యార్థులు

## హృదయాన్ని తడిపిన వీడ్కోలు

**కూసుమంచి, మార్చి 31, ప్రజా జ్యోతి :** పాతికేళ్ల కిందట బడిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాతకేళ్ళ తర్వాత మళ్లీ ఒక వేదికద్వారా కలిశారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో చదువుకున్న 2000-2001 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను సోమవారం జీళ్ళచెర్వు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పదో తరగతి పూర్తయ్యాక ఎవరి దారిలో వారు వెళ్లారు. కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 2000-2001 బ్యాచ్ కి చెందిన విద్యార్థి ఐ నరేష్, కృష్ణకుమారి, రాజీవ్, శ్రీనివాసరావు, వీరభద్రం, వీర రాఘవులు, రాంగోపాల్, వెంకటేశ్వర్లు, అనిత, సరస్వతి, విక్రమ్, దేవేందర్, సైదులు మరి కొంతమంది స్నేహితుల సహకారంతో తమ బాల్య మిత్రులు ఇప్పుడు ఎక్కడెక్కడ ఉన్నారో కొంతమంది వివరాలు సేకరించి వారికి వర్తమానం పంపి సోమవారం జీళ్ళ చెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు విద్యార్థులు ఎంతగానో కృషి చేశారు. తమ సహ విద్యార్థిని కృష్ణకుమారి, రాజీవ్ నుంచి పిలుపు అందుకున్న అప్పటి విద్యార్థినీ, విద్యార్థులంతా ఎంతో ఆనందంతో తమకు జీవితంలో వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి 25 వసంతాల నిరీక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులందరికీ ఒకరికొకరు తమ పేర్లను పరిచయం చేసుకుని, 25 సంవత్సరాల క్రితం తమతో చదివిన విద్యార్థులను పోల్చుకొని గుర్తుపట్టి మధురానుభూతిని, అమితా ఆనందాన్ని పొందారు. ఆనాటి రోజుల గురించి ఒక్కొక్కరుగా వారికున్న జ్ఞాపకాలను స్టేజిపై తమ మిత్రులతో పంచుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 25 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు. 4 గురు స్నేహితులు ఫారన్,అమెరికా, ఆస్ట్రేలియా లో స్థిరపడ్డారు. మరి కొందరు హైదరాబాదు నుండి వచ్చారు. ఆత్మీయ పలకరింపులు, ఆ లింగనాల నడుమ నాటి చిలిపి,అల్లరిచేష్టలు, మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. బాగానే బాగుందు అంటూ చర్చించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన రాజయ్య,, సీతారాములు, వీరస్వామి, సుజాత, అనిత,లలిత, పద్మ, శ్రీనివాసరావు గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను బహుకరించారు. నాడు చెప్పిన చదువులతోనే తాము ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఒకే చెంతకు చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ మళ్లీ కలుద్దాం అంటూ సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. మళ్లీ ఇలాంటి రోజు రావాలని కోరుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. మధుర జ్ఞాపకాలు మూటగట్టుకుని సాయంత్రం తిరుగుపైనమయ్యారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతం చేసిన తమ సహ విద్యార్థి ను లను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఈ వీరబాబు, గోపయ్య, ఎన్ సత్యనారాయణ, రాంబాబు, చంద్రశేఖర్, రంగయ్య, వెంకన్న, డి సైదులు, కనకదుర్గ, సునీత, ఉపేంద్రమ్మ, శైలజ, సంధ్య, భరత్, అప్పారావు, సుధాకర్, టి నరేష్, ఎన్. వీరబాబుతదితరులు పాల్గొన్నారు.



# సుస్మితాను సన్మానించిన నీలాద్రి ఆలయ డైరెక్టర్ నాగిరెడ్డి



**తల్లాడ, మార్చి 31 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన సుస్మితాను నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి శాలువాలతో సన్మానించి సత్కరించారు. సుస్మిత చిన్ననాటి నుంచి మంచిగా కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించింది. ఉద్యోగం చేసుకుంటూనే గ్రూప్ 1 పరీక్ష రాసి మరో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ నాయకులు సరికొండ కస్తూరి రాజ్ ఉన్నారు.

# శ్రీకర్ రెడ్డిని అభినందించిన తల్లాడ ఎస్సై కొండలరావు



**తల్లాడ, మార్చి 31 (ప్రజా జ్యోతి న్యూస్) :** లితల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మనువడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన్న వేడుక సోమవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎస్సై కొండలరావు, ట్రైన్ ఎస్ఐ వెంకటేష్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహుదూర్, చలపతి గౌడ్ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గు ల రాజశేఖర్ రెడ్డి, దారా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ, మార్చి 31 (ప్రజా జ్యోతి న్యూస్) :** ముస్లిం సోదరులందరికీ తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా ఇంట్లో జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నెలరోజుల పాటు ఎంతో పవిత్రం గా ఉండి ఈద్ పండుగను జరుపుకుంటారని, ఈ రంజాన్ పండగ ప్రత్యేకత అని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. జాలి, దయగుణం, సేవగుణం కలిగి ఉండాలని ప్రతిఒక్కరికి ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. అనంతరం ప్రేమ పూర్వకంగా వారు అందచేసిన సేమియాను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారళ్ళ దేవేంద్రరావు, గోవిందు నరసింహారావు, ప్యారసాని నరసింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ నల్లబోలు చంద్రారెడ్డి



**కూసుమంచి, మార్చి 31, ( ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలోని ఆదివారంధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం సహకార సంఘం కార్యాలయంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు నల్లబోలు చంద్రారెడ్డి, ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లబోలు చంద్రారెడ్డి, సొసైటీ సీఓ వీరారెడ్డి, సొసైటీ డైరెక్టర్, గ్రామస్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది,రంజాన్ పండుగ సందర్భంగా స్వీట్స్ సేమియా కిట్లు పంచిన ప్రజా జ్యోతి బ్యూరో ఏ శ్రీనివాస్

ఆదివారం ఉగాది, రంజాన్ రెండు పండుగల పర్వదినాన స్వీట్స్,సేమియా కిట్టుస్ లు పంచిన ఖమ్మం జిల్లా ప్రజా జ్యోతి బ్యూరో శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పండుగ రోజున నుండి ప్రతి కుటుంబంలో ఆనందాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.



# సైనిక్ పరీక్ష ఫలితాల్లో జీళ్ళచెరువు విద్యార్థికి రాష్ట్ర స్థాయి 3వ ర్యాంక్

### నవోదయ పరీక్ష ఫలితాల్లో ఆ విద్యార్థి ఎంపిక అభినందించిన సీనియర్ జర్నలిస్ట్ అంజన్న.

**కూసుమంచి, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన విద్యార్థికి సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ లో స్టేట్ 3వ ర్యాంక్ వచ్చింది. శనివారం రాష్ట్ర స్థాయిలో ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విడుదల చేయగా, కూసుమంచి విజ్ఞాన్ విజన్ పాఠశాలలో చదువుకుంటున్న జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఐతగాని కుషాల్ అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ ను సాధించాడు. రాష్ట్ర వ్యాప్తంగా 3వేలకు పైగా విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో కుషాల్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించాడు. అలాగే ఇటీవలే జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరోతరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేయగా, ఆ పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించి నవోదయ పాఠశాలకు ఎంపికైయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న సీనియర్, కూసుమంచి జర్నలిస్ట్ మండల కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, స్కూల్ చైర్మన్ జానీ, కరస్పాండెంట్ ఖలీమ్, ప్రిన్సిపాల్ అజారుద్దీన్ కుషాల్ ను అభినందించారు. ఈ సందర్భంగా పెంద్ర అంజయ్య మాట్లాడుతూ



సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో మా గ్రామానికి చెందిన, నా బెస్ట్ ఫ్రెండ్, క్లాస్ మెంట్ ఐతగాని నాగరాజు కుమారుడు కుషాల్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. సైనిక్ స్కూల్ తో పాటు నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం పట్ల కుషాల్ కు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కుషాల్ ఉన్నత చదువులు చదివి మా ఊరికి మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు.

# నిరుపేద కుటుంబానికి అర్థిక సహాయం అందించిన అంజన్న

**కూసుమంచి, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఆ నిరుపేద కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య స్వంతంగా అర్థిక చేయూతను అందించారు. ఇటీవలే గుంజా ఆనంద్ మహేష్ అనే యువకుడు గ్యాస్ట్రో సమస్యతో అకస్మాత్తుగా మరణించారు. నిరుపేద కుటుంబం కావడం, కుటుంబానికి ఆధారమైన ఆ యువకుడు చనిపోవడంతో ఆ కుటుంబం దశదినకర్మకు చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెంద్ర అంజయ్య ఆ యువకుడు కుటుంబానికి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. యువకుడు కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని



వీరబాబు, కత్తి శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్థులు వల్లెపు సంగయ్య, వల్లెపు గోపయ్య, రాజు, వెంకట్రావు, గోపి వీరయ్య తదితరులు.

# సైనిక్ పాఠశాల పరీక్ష ఫలితాల్లో ఆజాద్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం

### రాష్ట్రంలో మూడవ ర్యాంక్ సాధించిన జీళ్ళచెరువు విద్యార్థి

### మంచి ర్యాంకులు సాధించిన 10మంది విద్యార్థులు

### విద్యార్థులకు స్వీట్లు పెట్టి అభినందించిన పాఠశాల అధ్యపకులు



**కూసుమంచి, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** సైనిక్ పాఠశాల ప్రవేశ ఫలితాల్లో కూసుమంచిలోని అజాద్ కోచింగ్ సెంటర్, విజ్ఞాన్ విజన్ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. శనివారం విడుదల చేసిన సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఆజాద్ కోచింగ్ సెంటర్ అద్భుతమైన ఫలితాలను సాధించింది. సైనిక్ పాఠశాల, బ్యాక్ లాగ్ గురుకుల ఫలితాలలో రాష్ట్రస్తాయి లో 3వ ర్యాంకును ఆజాద్ కోచింగ్ సెంటర్, విజ్ఞాన్ విజన్ పాఠశాల సాధించింది. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఐతగాని కుషాల్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకును సాధించగా, పాఠశాల కంస్పాండెంట్, ఇంచార్జ్, ఉపాధ్యాయులు అభినందించారు.

**ఫలితాల్లో 10మంది విద్యార్థులకు మంచి ర్యాంకులు**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్షకు 30,688 మంది పరీక్ష రాయగా, ఈ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ తో పాటు 100 లోపు 10 ర్యాంకులను కైవసం చేసుకున్న ఏకైక విద్యా సంస్థగా అజాద్ కొచింగ్ సెంటర్ నిలిచింది. సైనిక్ స్కూల్లో 100 లోపు పది ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఐతగాని, కుశల్- 3 వ ర్యాంకు, కార్తీక్-16వ ర్యాంక్, అక్షత్-23వ ర్యాంక్, తరుణ్-53వ ర్యాంక్, వర్షిత్ -54వ ర్యాంక్, సహస్ర-71వ ర్యాంక్, సంతోష్ - 78వ ర్యాంక్, లోకేష్-82వ ర్యాంక్, దొరబాబు-83వ ర్యాంక్, కౌశిక్-97వ ర్యాంక్ రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించారు.

**ఏ పరీక్ష లోనైనా ఫలితాలు మా వైపే. అజారుద్దీన్..**

సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ మహ్మద్ జానీ, పాఠశాల కరెస్పాండంట్ ఎండీ. కలీం, ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్, పాఠశాల అవరణంలో సంబరాలు చేశారు. విద్యార్థులకు స్వీట్లు పెట్టి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైనిక్ ఫలితాల్లో అధ్భుతమైన ఫలితాలు రావడం సంతోషంగా ఉందన్నారు. గత ఫలితాల్లో కూడా రాష్ట్రంలో ఫస్ట్ ర్యాంక్ వచ్చిందన్నారు. అలాగే ఇటీవల జవహర్ నవోదయ విద్యాలయాల 6వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో విజ్ఞాన విజన్ పాఠశాల విజయ నగార మోగించి 14 మంది విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. ఏ పరీక్షలు వచ్చిన ఫలితాలు మా పాఠశాల వైపే ఉంటున్నాయని, అందుకు గర్వపడుతున్నామని అన్నారు. అధ్యాపకుల సమిష్టి కృషి ఫలితంగా మంచి ఫలితాలు వస్తున్నాయని, అందుకు సహకరించి తల్లిదండ్రులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జానిమియా మహమ్మద్ మాట్లాడుతూ ఇది ఉపాధ్యాయ బృందం యొక్క సమిష్టి కృషిగా కొనియాడారు. ఈ విద్యా సంస్థలో నవోదయ మాత్రమే కాకుండా ఆల్ ఇండియా సైనిక్, రాష్ట్రీయ సైనిక్, ఏకలవ్య, సీబీఎస్సీ పాఠశాలల ప్రవేశ పరీక్షలకు కూడా పిల్లల్ని సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. వచ్చే విద్యాసంవత్సరానికి లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్ తెలియజేసారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను మెడల్ తో సత్కరించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్, అబ్దుల్ ఆజాద్, సబిహా అంజూమ్, ఇంచార్జ్ ఉదయ్, సమతా, ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, మాధవి, అపర్ణ, శోభా, వెంకన్న, నిహర్ష, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెబోయిన, ధనియాకుల కుటుంబాలకు : నామ

**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** రఘునాథపాలెం మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ శేషయ్య గారి సతీమణి పల్లె బోయిన పుల్లమ్మ పెద్దకర్మకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లెబోయిన చంద్రం, వాకదాని కోటేశ్వరరావు, వాకదాని పుల్లారావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పండితాపురం గ్రామానికి చెందిన ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు గారి తండ్రి వీరయ్య ఇటీవల చనిపోయారు. ఈ సందర్భంగా నామ సోమవారం నాడు వారి స్వగృహానికి వెళ్లి వీరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, గొడ్డేటి మాధవరావు, రఘునాథ్ పాలెం మండలం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, వల్లభనేని వెంకట అప్పారావు, కాకనబోయిన నాగేశ్వరరావు, మందా రామకృష్ణ, కొత్తపల్లి వీరభద్రం, తుమ్మలపల్లి వెంకటప్పయ్య, షేక్ పాషా, మంద గురవయ్య, మల్లాది ఉదయ్ కుమార్,



మంద సురేష్, కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్, కామేపల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ తీర్థాల చిదంబరం, వడియాల కృష్ణారెడ్డి, మల్లంపాటి శ్రీనివాసరావు, లకావత్ భీమా, యలమద్ది అప్పారావు, చల్లా హరి, దండగల దేవేందర్ తో పాటు నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై క్రైస్తవ సంఘాల నిరసన




**తిరుమలాయపాలెం, మార్చి 31, ప్రజాజ్యోతి :** పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతికి నిరసనగా తిరుమలాయపాలెం మండల వ్యాప్తం గా పిండిప్రోలు, గోపాలపురం, బీరోలు, సుబ్లేడు, దమ్మాయి గూడెం, మాదిరిపురం పలు గ్రామాలలో క్రైస్తవ సంఘాలు గత ఆరు రోజులుగా శాంతియుత నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పరిశుద్ధ సిలువ దేవాలయ సంఘ సభ్యులు ఫాస్టేట్ చైర్మన్ రెవరెండ్ జార్జ్ ఆధ్వ ర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతికి నిరసనగా క్రవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ వి వాంట్ జస్టిస్ అని నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా జార్జ్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతితో యావత్ క్రైస్తవ సమాజం శోకసము ద్రంలో మునిగిపోయిందని, ప్రవీణ్ ఆత్మకి శాంతి కలగాలని, కుటుంబానికి ఓదార్పు కడగాలని ప్రార్థనలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిష్పక్షపాతంగా దర్యాప్తును జరిపి న్యాయం జరిపించాలని కోరారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవ చర్చిలపై, పాస్టర్లపై, జరుగుతున్న దాడులు అప్రజా స్వామీకమని, క్రైస్తవులు, హిందువులు, ముస్లిలు ఐక్యత కలిగి కలిసి ఉండే సమాజంలో కొంతమంది మతోన్మాదులు చేసే చేష్టలకు మతసామరస్యం, ఐక్యత కోల్పోయే ప్రమాదం ఉందని, మతోన్మాదుల దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకొని క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తూమాటి అజరయ్య, పదముతుం కిరణ్ కుమార్, కొప్పుల రాజేష్, కోట దాస్, కొప్పుల శ్రీకాంత్, కొప్పుల లలిత, కోట భాగ్యమ్మ, పెరుమాళ్ళపల్లి రాణి, ఉబ్బని మని సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖురాన్ మార్గం మానవ జీవితానికి ఆదర్శం

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**తిరుమలాయపాలెం, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** ముస్లిం సోదరులు సుమారు నెలరోజులపాటు ఉపవాస దినాలు ఆచరించి వారి ఆచారం ప్రకారం నెలవంక కనిపించిన రోజున రంజాన్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు ఉదయాన్నే ఈద్గా దగ్గర ప్రార్థన నిర్వహించిన అనంతరం రంజాన్ పండుగను బంధుమిత్రులతో జరుపుకున్నారు మండల పరిధిలోని జింకలగూడెం, కొక్కిరేణి, పిండిప్రోలు, తిరుమలాయపాలెం, సుబ్లేడు, హైదర్ సాయి పేట, పాతర్లపాడు, బీరోలు, దమ్మాయిగూడెం, పైనంపల్లి, సోలిపురం, కాకరవాయి పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఘనంగా పవిత్ర రంజాన్ పండుగను జరుపుకున్నారు. జింకలగూడెంలోని ఈద్గా దగ్గర ముస్లిం మతపెద్ద మొయిల్ సాబ్ మౌలానా పవిత్ర కురాన్ ను బోధించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ చెప్పుకొని సంతోష్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు డీలర్ సయ్యద్ మదర్ సాహెబ్, గ్రేటర్ హైదరాబాద్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఎండి సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ రంజాన్ పండగ ముస్లిం ప్రజలకు ఎంతో పవిత్రమైన పండుగని ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటామని, కుటుంబమంతా ప్రజలంతా క్షేమంగా ఉండాలని, కురాన్ బోధించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటారని ఆయన



తెలిపారు. ఖురాన్ తత్వం సాటి మనిషికి సహాయం, ఆపదలో ఉన్న వ్యక్తికి తోడ్పాటు ఏ ఒక్క ప్రాణికి హాని చేయకుండా జీవితాన్ని ఖురాన్ మార్గం ఆచరించడం ప్రతి ఒక్కరు అలమరుచుకోవాలని, ముస్లిం ప్రజలతోపాటు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఎండి సయ్యద్ ఇమామ్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ షేక్ ఇబ్రహీం, సిపిఎం నాయకులు షేక్ ఇమామ్, షేక్ మోహిన్, సయ్యద్ మల్సూర్, ఎండి సైదా, సయ్యద్ కరీం, షేక్ కరీం, షేక్ నజీర్, యాసిన్ మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు కూరాకులకు ఎంపీ వద్దిరాజు పరామర్శ




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా తి) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరిన డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం-యాదమ్మ దంపతులను పరామర్శించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం ఖమ్మం పర్యటనకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగభూషణంతో పాటు ఆయన సతీమణి యాదమ్మ ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరినట్లు తెలిసింది. ఎంపీ వద్దిరాజు వెంటనే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రంలతో కలిసి పెవిలియన్ మైదానం సమీపాన ఉన్న శ్రీభవ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగభూషణం-యాదమ్మల వద్దకు వెళ్లి పరామర్శించి, వారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీ రవిచంద్ర నాగభూషణం-యాదమ్మలయోగక్షేమాలు అడిగి తెలుసుకుని, వారికి మరింత మెరుగైన చికిత్స అందించాల్సిందిగా వైద్యులను కోరారు.



# గ్రూప్ 1 కు అర్హత సాధించిన కాకరవాయి గ్రామ కొత్తపల్లి ఖుషీల్ వంశీ



**తిరుమలాయపాలెం, మార్చి 31, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామాని కి చెందిన కొత్తపల్లి ఖుషీల్ వంశీ ఈనెల 30 ఆదివారం ప్రకటించిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలలో 496 మార్కులు సాధించి జనరల్ ర్యాంకింగ్లో 63, రిజర్వేషన్ కేటగిరీలో స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్ , డీఎస్పీ ఉద్యోగానికి అర్హత సాధించారు. గతంలో ఖుషీల్ వంశీ ఎస్సై, జాబుతోపాటు యూపీఎస్సీలో సెలెక్ట్ అయి ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్, సెంట్రల్ పోలీస్ అసిస్టెంట్ కమాండో ( డి.ఎస్.పి ) గా, మిలిటరీ ఆఫీసర్ గా సెలెక్ట్ అయ్యాడు విద్యార్థిగా ఆరవ తరగతి నుండి శ్రీ చైతన్య ఖమ్మం, ఇంటర్మీడియట్ హైదరాబాద్ శ్రీ గాయత్రి కాలేజీలో ఇదేనభసించారు. ఇంటర్లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించి డిగ్రీ శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీలో చేరి 10 పాయింట్లకు గాను 9.55 మార్క్స్ తో పీజీ ఢిల్లీ జే ఎన్ యు సెంట్రల్ యూనివర్సిటీలో పూర్తి చేశాడు. మొదటినుంచి చదువులో స్టేట్ ర్యాంకర్ గా రాణిస్తూ గతంలో ఒకటి ఎస్సై తో పాటు మూడు సెంట్రల్ గవర్నమెంట్ జాబులు సాధించి ఇప్పుడు గ్రూప్ 1 స్టేట్ 63వ ర్యాంక్ జనరల్ లో స్టేట్ థర్డ్ ర్యాంక్ రిజర్వేషన్ పరంగా వచ్చింది వీరి తల్లిదండ్రులు కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి, తల్లి పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యమ నాయకులుగా ఉండి ప్రజాసేవలో ముందున్నారు, కొడుకు సాధిస్తున్న ఉద్యోగాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు తన తల్లిదండ్రుల లాగానే పేద ప్రజలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యం అని ఖుషీల్ అన్నారు.

# సీతారాముల దేవాలయం నిర్మించి జీవితం సార్థకతం చేసుకుందాం

## దేవాలయం నిర్మాణానికి అందరూ సహకరించాలి

## మహోన్నతమైన సీతారాముల జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శం

## దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మడికంటి భూషయ్య



**తిరుమలాయపాలెం, మార్చి 31, ప్రజా జ్యోతి :** మహోన్నతమైన చరిత్ర కలిగిన సీతారాముల దేవాలయాన్ని నిర్మించి జీవితాన్ని సార్థకత చేసుకుంటానని పిండిప్రోలు గ్రామానికి చెందిన రామ భక్తుడు మడికంటి భూషయ్య అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ సమీపంలోని తిరుపతమ్మ తల్లి దేవాలయం వద్ద ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి రాముల వారి పాదాల వద్ద సీతారాముల దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 2న దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణం ప్రారంభించగా మార్చి 31న పిండిప్రోలు గ్రామానికి చెందిన పరికిపల్లి రామకృష్ణ దాత సహకారంతో సుమారు 30 వేల రూపాయల ఖరీదు చేసే రాతి ద్వారం దర్వాజా ఏర్పాటు, వేద పండితులు గుంటోజు ప్రకాశ చారి ప్రత్యేక పూజల మధ్య దర్వాజా ఎత్తినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మడికంటి భూషయ్య మాట్లాడుతూ సీతారాముల దేవాలయాన్ని నిర్మించి చుట్టుపక్కల ప్రాంతాల గ్రామాల ప్రజలకు నిత్యం ప్రజలకు అర్చకులు అందుబాటులో ఉండి సీతారాముల్ని దర్శించుకొని పునీతులు అవుతారని దేవాలయ నిర్మాణంతో నా జీవితం సార్థకతమవుతుందని రాములవారికి సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు నాకు కల్పించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. పిండిప్రోలు గ్రామ ప్రజలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దేవాలయ నిర్మాణానికి సహకరించాలని కొత్తగా వివాహం చేసుకునే జంటలకు రాములవారి దీవెనలు కలుగుతాయని సీతారాముల దీవెనలు ఉంటే ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు కలుగుతాయని గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరు పూర్తి అయ్యేవరకు కంకణ బద్దులై సహకరించాలని ఆయన కోరారు. సీతారాముల దేవాలయ నిర్మాణ రాతి దర్వాజను అందించిన పరికపల్లి రామకృష్ణ కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిండిప్రోలు గ్రామానికి చెందిన గౌతమి విద్యాసంస్థల చైర్మన్ కంపాటి బాబురావు ప్రమీల దంపతులు ధ్వజస్తంభ ఏర్పాటుకు సొంత ఖర్చులతో సహకరిస్తానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించే కమిటీ సభ్యులు పిండిప్రోలు గ్రామానికి చెందిన చామకూరి రమేష్, మడి కంటి శంకర్ మీగడ హరీష్, పూజల సహదేవ్, రామనబోయిన రవి, చామకూరి అంజయ్య, గోకినపల్లి వెంకన్న, బండి వెంకన్న, మీగడ సురేష్, పరికపల్లి సురేష్, పగిడిపల్లి సునీల్, మీగడ హరీష్, మీగడ కార్తీక్, తదితరులు సహకరించారు.

# దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం

## ప్రారంభించిన ఎండోమెంట్ ఏసి

**కారేపల్లి, మార్చి 31, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న అమ్మవారి పవిత్ర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అన్న ప్రసాద దాతలు మార్గదర్శిని విద్యాసంస్థల ప్రతినిధి అర్వపల్లి రాధాకృష్ణ సామాజికవేత్త జాతీయ అవార్డు గ్రహీత కడవెండి వేణుగోపాల గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ ఎం. వీరస్వామి ఈవో,కే. వేణుగోపాలచార్యులు ప్రారంభించారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ వంతు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన దాతలను వారు అభినందించారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు భక్తులు తరలివచ్చి తీర్థప్రసాదాలు తీసుకోవాలని కోరారు. అన్నదాన కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శిని విద్యాసంస్థల తరఫున అర్వపల్లి రాధాకృష్ణ, కార్యక్రమం కన్వీనర్ తాటిపల్లి సుబ్బారావు, వ్యామసాని జనార్ధన్ రావు, యెలుగూరి మధుబాబు, గందే సురేష్ ,పుల్లూరు సతీష్, సైఫా రాజశేఖర్, చందా చక్రధర్ మరియు ఇల్లందు వాసవి క్లబ్ ప్రతినిధులు భోనగిరి రవికిరణ్, కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు లు పాల్గొని కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ కిరణ్



**సత్తుపల్లి, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో సాయి మణికంఠ గణపతి నవరాత్రి కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పట్టణ సీఐ టీ కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండల దృష్ట్యా పాదాచార్లకు, వాహనదారులకు వేసవికాలంలో డిహైడ్రేషన్ అవకుండా కమిటీ సభ్యులు ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసే నిర్ణయాలు తీసుకొని,సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. దీనివలన రహదారుల వెంట నడిచే వాళ్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎందరికో దాహం తీర్చిన వారు అవుతారని కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేసి, ముందు ముందు కూడా ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# తుమ్మలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చల్లగుండ్ల,చలసాని



**సత్తుపల్లి, మార్చి 31, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహంలో ఉగాది పర్వదిన సందర్భంగా పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావులు దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో మంత్రి స్వగృహంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి ఆదివారం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# కవిసమ్మేళనం-అలరించిన శతక పద్య అవధానం



**సత్తుపల్లి, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** ఉగాది పర్వదినసందర్భంగా ఆదివారం రాత్రి సత్తుపల్లి శ్రీ గాయత్రి శ్రీ లలితా సమేత జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు వంశీ, పోతురాజుల వేమన శతక అవధానం ఆహూతులను అలరింపచేసాయి. ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పి.వి.రమణమూర్తి పర్యవేక్షణలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు సామాజిక అంశాలు నేపథ్యంగాకవితలు, గేయాలు, పద్య రచనలను ఆలపించారు. సమాజంలో పెరుగుతున్న అశాంతి, హింస, చిన్నారులపై హత్యాచారాలు, పర్యావరణం, సాంస్కృతి సంప్రదాయాలు, వర్తమాన రాజకీయాలు తదితర అంశాలపై రాసిన కవితలు ఆహూతులను ఆలోచింపచేసాయి. కవి సమ్మేళనంలో చిమ్మపూడి కళ్యాణశర్మ, పి.వి.యస్. మల్లికార్జున రావు, ఆర్వీ.రమణమూర్తి, సత్య సాయిరాం, ఎన్.సి.హెచ్. శేషాచార్యులు, సోమరాజు శివరామ్ ప్రసాద్ (రామప్ప),మాదిరాజు మాలతి,అయ్యదేవర శేషగిరిరావు,బి.గీతాకుమారి,రమణారావు,మధుసూదన రాజు తదితరులు తమ కవితా పఠనం చేసారు.కవి సమ్మేళనం అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆవుల పోతురాజు, కడమంచి వంశీ వేమన శతకం పై అష్టావధానం చేసి ఆహూతుల ప్రశంసలు అందుకున్నారు.ఎనిమిది అంశాలలో పృచ్ఛకులు అడిగిన సమస్యలకు శతక పద్యాల ఆధారంగా సమాధానాలు చెప్పి మెప్పించారు. ఉపాధ్యా యినులు రమాదేవి, రజనీదేవిల ఆధ్వర్యంలో ఈ అవధాన ప్రదర్శన జరిగింది. కవులను,శతక పద్య అవధానులను శాలువాలతో సత్కరించారు.చివరగా బూర్గుల రవిశాస్త్రి విశ్వావసు ఉగాది పర్వదిన సందర్భంగా పంచాంగం శ్రవణం చేసారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోడిమెల అప్పారావు,ఎస్.ఎల్,నరసింహారావు, మాదిరాజు పుల్లారావు,శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మిలు మెంతుల అశ్వినీ-సంతోష్ దంపతులకు తమ ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర చెల్లెలు-బావ సంగిశెట్టి పద్మ-రాంమూర్తిల కూతురు అశ్వినీ శ్రీమంతం వేడుక సోమవారం మధ్యాహ్నం ఖమ్మం బైపాస్ రోడ్డులోని ఉషా హరి కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు వద్దిరాజు రవిచంద్ర తన సతీమణి విజయలక్ష్మి,చిన్నమ్మ కమలమ్మ, తమ్ముడు-మరదలు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వదినె వద్దిరాజు ఇందిర,అన్న కుమారుడు వద్దిరాజు నాగరాజు,చెల్లెలు-బావ శీలం లక్ష్మీ-సత్యనారాయణ,బంధుమిత్రులతో కలిసి హాజరై అశ్వినికి నూతన వస్త్రాలు,పండ్లు ఫలాలు అందజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట సన్నిహితులు తోట రామారావు, తోట వీరభద్రం,రాపర్తి రాజా తదితరులు ఉన్నారు.